# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
| prajakshetram.in |



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 307 | హైదరాబాద్ | బుధవారం | 23-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


## బ్యాంకాక్‌లో ఉద్యోగాలిప్పిస్తామని ఎర..

- బందీగా రంగారెడ్డి యువత
- సైబర్ నేరగాళ్ల వలలో బందీగా రంగారెడ్డి యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం
- 4 మంది బందీలకు విముక్తి
- బండి సంజయ్ కు థ్యాంక్స్ చెప్పిన బాధితులు
- త్వరలోనే మరికొందరిని రప్పిస్తామన్న బండి సంజయ్
- బ్రోకర్ల వలలో పడి యువత మోసపోవద్దని సూచన





02

## రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా

# పోలీసులు

### లగచర్లలో మహిళలపైనా దాడులు చేశారు

### బాధితుల పక్షాన ఎన్ హెచ్ ఆర్ సీకి వెళ్లాం

### రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, సీఎంగా సిగ్గుపడాలి : కేటీఆర్



**హైదరాబాద్ ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**

లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. "బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం," అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు.

లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. "పోలీసులు ప్రయివేటు సైన్యంలా, మానవ మృగాల్లా

మిగతా 2వ పేజీలో

## మళ్లీ అధికారం మాదే..



03

మాది రైతు ప్రభుత్వం..
నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నాం..
బీఆర్ఎస్ రైతు వ్యతిరేక పార్టీ.. రైతుల గురించే మాట్లాడే అర్హత లేదని వెల్లడి..
మళ్లీ అధికారం మాదే..
రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు గెలుస్తాం: మహేష్ గౌడ్

## లేడీ అఘోరీ అరెస్ట్

### పూజల పేరుతో లక్షల్లో మోసం..

**ఉత్తరప్రదేశ్ ,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అఘోరీని అదుపులోకి తీసుకుని నగరానికి తీసుకువస్తున్నారు మోకిలా పోలీసులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**

లేడీ అఘోరీకి ఊహించని షాక్ ఇచ్చారు పోలీసులు. ఇటీవల పూజల పేరుతో తనను లక్షల్లో మోసం చేశాడని ఓ సినీ లేడీ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పూజల పేరుతో తొమ్మిదిన్నర లక్షలు తీసుకుని మోసం చేశాడనే ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు మోకిలా పోలీసులు. ఈ క్రమంలో మోకిలా పోలీసులు

మిగతా 2వ పేజీలో



02

## ఆపరేషన్ కర్రిగుట్టలు..

**కర్రిగుట్టల్లో భారీ ఆపరేషన్**

### అసలు ఏం జరుగుతోంది..?

**మావోయిస్టులపై భద్రతా బలగాల దాడి**

హిడ్మా కోసం సీఆర్పీఎఫ్ కూంబింగ్



02

## సర్వం సిద్ధం!

### 22 ఏళ్ల తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్..





02

నేడు జీహెచ్ఎంసీలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక
స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం
ఉదయం 8 గంటల నుంచి 4 వరకు పోలింగ్
ఏప్రిల్ 25న కౌంటింగ్, ఫలితాల ప్రకటన

## మా ప్రభుత్వంలో దేనికి గ్యారెంటీ లేదు

- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో
- తాగు నీటి సమస్య తీర్చాలని ఎమ్మెల్యేని కోరిన వ్యక్తి
- త్వరలోనే నియోజకవర్గానికి 2 కోట్లు వస్తాయన్న ఎమ్మెల్యే
- ఎప్పుడు వస్తాయని అడిగితే గ్యారెంటీ లేదని చెప్పిన సంజీవ రెడ్డి



02

## మోదీ పర్యటనకు భారీ ఏర్పాట్లు

సభా ప్రాంగణానికొచ్చే రోడ్లకు మెరుగులు
ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చర్యలు
సభికులకు అల్పాహారం, తాగునీరు, మజ్జిగ పండ్లు, భోజనం.. 10 పార్కింగ్ స్థలాలు
29వ తేదీ నాటికి మొత్తం ఏర్పాట్లు పూర్తి
మే 2న అమరావతికి ప్రధాని శంకుస్థాపన
ఏర్పాట్లపై మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష





02

## పకడ్బందీగా భూభారతి అమలు చేస్తాం

'ధరణి'తో నష్టపోయిన రైతులందరికీ న్యాయం
అందరి ఆమోదయోగ్యంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం..
అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు: మంత్రి పొంగులేటి



02



# మళ్లీ అధికారం మాదే..

- మాది రైతు ప్రభుత్వం.. నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నాం..
- బీఆర్ఎస్ రైతు వ్యతిరేక పార్టీ.. రైతుల గురించే మాట్లాడే అర్హత లేదని వెల్లడి..
- మళ్లీ అధికారం మాదే.. రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు గెలుస్తాం: మహేష్ గౌడ్

**హైదరాబాద్ ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అని తేల్చి చెప్పారు. ఇక, నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచింది అని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

అయితే, నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

# మద్యం మత్తులో భార్య, అత్తపై కత్తితో దాడి చేసిన అల్లుడు...

- మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనప్రియ నగర్‌లో ఘటన
- శ్రీదేవిని ప్రేమ వివాహం చేసుకొని క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్న మహేష్
- గత కొంతకాలంగా తరచూ గొడవపడుతున్న మహేష్, శ్రీదేవి దంపతులు
- నిన్న రాత్రి భార్య శ్రీదేవి తోపాటు అత్తపై కత్తితో దాడి పాల్పడ్డ మహేష్
- మహేష్ దాడిలో గాయాల పాలైన ఇద్దరిని ఆసుపత్రికి తరలించిన స్థానికులు

**హైదరాబాద్ ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**

మియాపూర్ లో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో భార్య, అత్త పై అల్లుడు మహేష్ కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో గాయాల పాలైన ఇద్దరిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనప్రియ నగర్‌లో ఈ ఘటన జరిగింది. శ్రీదేవిని మహేష్ ప్రేమ వివాహం చేసుకొని క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గత కొంతకాలంగా దంపతులిద్దరూ తరచుగా గొడవపడుతున్నారు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి భార్య శ్రీదేవితో పాటు అత్తపై మహేష్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ప్రస్తుతం భార్య శ్రీదేవి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శ్రీదేవి తల్లి మెడపై తీవ్ర గాయాలు కావడంతో ఐసీయూలో ఉంచి డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



మరోవైపు ములుగు జిల్లా, వెంకటాపురం మండలానికి చెందిన చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ మిస్సింగ్ విషాదాంతమైంది. ఈ కేసును హనుమకొండ పోలీసులు చేధించారు. చిడెం సాయి ప్రకాష్ సుపారీ గ్యాంగ్ చేతిలో హతమయ్యారు. ఈ హత్యకు శ్రీనివాస్ అనే కానిస్టేబుల్ కారణంగా తెలుస్తోంది. సాయి ప్రకాష్ పిన్నితో కానిస్టేబుల్‌కు ఉన్న వివాహేతర సంబంధమే కారణం. గతంలో వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు సాయి ప్రకాష్ పిన్నితో అక్రమ సంబంధం ఉంది. ఈ విషయం తెలుసుకున్న సాయిప్రకాష్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీస్ ఉన్నతాధికారులు కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. దీంతో కానిస్టేబుల్ సాయి ప్రకాష్‌పై కక్ష పెంచుకుని పథకం ప్రకారం ప్లాన్ చేసి సపారీ గ్యాంగ్‌తో హత్య చేయించినట్లు సమాచారం. మరికాసేపట్లో పోలీసులు మీడియా సమావేశంలో అన్ని విషయాలు వెల్లడించనున్నారు.

## ఇంటర్ లో సత్తా చాటిన ఖమ్మం జిల్లా విద్యార్థిని

**ఖమ్మం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** ఖమ్మం జిల్లా, ఖమ్మం మేమినాన్ బజారు కు చెందిన గవర్నమెంట్ హాస్పిటల్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న మహ్మద్ జియా ఉద్దీన్ కుమార్తె మహ్మద్ జారా మహేఖ్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎం పి సి గ్రూపు లో 470 మార్కు లకు 468 మార్కులు తెచ్చుకోని స్టేట్ ర్యాంకు సాధించింది,పాప ను జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ సత్కరించింది అభినందనలు తెలియజేశారు ముందు ముందు ఇంకా మంచి ర్యాంకు లు సాధించాలని అభినందించారు.





# ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండాలి.

- పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్.

**ముత్తారం,పెద్దపల్లి,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్ అన్నారు.మంగళవారం ముత్తారం మండలం ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐడి కార్డ్స్,ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెర్ల ఉదయ్ లు హాజరై మాట్లాడుతూ కుటుంబ భరోసా పథకాన్ని ఫోటోగ్రాఫర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు అసోసియేషన్ అండగా ఉంటుందని అన్నారు.కుటుంబ భరోసాలో చేరి మరణించిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 4,10,000. రూపాయలు అందిస్తున్నామని అన్నారు.ఫోటోగ్రాఫర్లు ఏదైనా ప్రమాదం జరిగి మూడు నెలలకు పైగా పనిచేసుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని,ఫోటోగ్రాఫర్ల పిల్లల చదువులకు ఆర్థిక చేయూత అందిస్తున్నామని అన్నారు.ఈ నెల 30 తేదీ లోపు కుటుంబ భరోసా పథకంలో చేరాలని,మండలంలోని ఫోటో వీడియోగ్రాఫర్స్ అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఫోటోగ్రాఫర్లకు ఐడీ కార్డులు,10 లక్షల ఇన్సూరెన్స్ బాండ్లను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్,కోశాధికారి అల్లం సతీష్,ముత్తారం మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్,ప్రధాన కార్యదర్శి తిర్రి శ్రీనివాస్,కోశాధికారి రాజేందర్,వీరా స్వామి,తిరుపతి,రాజు, సతీష్,క్రాంతి,రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్22(ప్రజాక్షేత్రం):** ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడం కోసం రూపొందించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 202425 విద్యా సంవత్సరంలో తొలి మెట్టు కార్యక్రమం ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లిష్,తెలుగు చదవడం రాయడం,గణితం లో కనీస అభ్యాసన సామర్థ్యం అందించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ అభినందించారు.ఉపాధ్యాయులు ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మరింత మెరుగ్గా ప్రాథమిక విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.తొలిమెట్టు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడంలో కృషిచేసిన ప్రధాన ఉపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందిస్తూ సర్టిఫికెట్ ను పంపిణీ చేశారు.అనంతరం జూన్ నెలలో పదవి విరమణ పొందుతున్న కల్వచర్ల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభన్ రావు,మల్యాల జ.డ్పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు సత్య లక్ష్మి లను కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,పాఠశాల అకడమిక్ అధికారి పీఎం షేక్,మండల విద్యాశాఖ అధికారులు ,ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.






# ఊషన్నపల్లి పాఠశాలకు ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డు.

- పిల్లల ప్రతిభ ఆధారంగా ఎంపిక.
- ఉపాధ్యాయుల కృషితో ఫలితాల సాధన.

**కాల్వశ్రీరాంపూర్,పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్22(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (స్వయం అభ్యసన కేంద్రం) ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డుకు ఎంపికైంది.ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయుడు సురేష్ కుమార్ లు మంగళవారం పెద్దపల్లి జిల్లా విద్యాశాధికారి డి.మాధవి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.పాఠశాలలోని పిల్లలు తెలుగు,ఆంగ్లం భాషాంశాలను అనర్గళంగా చదవడంతో పాటు గణిత చతుర్విధ ప్రక్రియల్లో ప్రతిభ కనబరిచినందుకు గాను ఊషన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఈ అవార్డు వచ్చింది.గతంలో ఎఫ్ఎల్ఎన్ లో పాఠశాల పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచినందుకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ స్కూల్ అవార్డు అందుకున్నారు.ఇప్పుడు 2024 2025 విద్యా సంవత్సరానికి గాను ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు 'ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ స్కూల్ అవార్డు' రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయుడు సురేష్ కుమార్,స్కూల్ చైర్మన్ పెండ్లి స్వరూప, పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్తులు,మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్,కాంప్లెక్స్ హెచ్.ఎం. నరెడ్ల సునీత,మండలంలోని అధికారులు,ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**రామగిరి,పెద్దపల్లి బ్యూరో,ఏప్రిల్22(ప్రజాక్షేత్రం):** యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని బేగంపేట,నవాబ్ పేట,కల్వచర్ల గ్రామాలలో ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని,రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు.రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని,ప్యాడీ క్లీనర్,టార్పాలిన్ కవర్లు,వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు.కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి,భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్,తహసిల్దార్ సుమన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో విజయ దుందుభి మోగించిన ప్రవంతి కళశాల విద్యార్థులు

**జమ్మికుంట,ఏప్రిల్22 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ ఇంటర్ బోర్డ్ మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో జమ్మికుంట పట్టణంలోని ప్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పుల్లూరి సంపత్ రావు, నడిపెల్లి శ్రీనివాస్ రావు తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన రావుల అనుదీప్ 1000 మార్కులకు గాను 988 మార్కులు,బి, సిఇసి కి చెందిన మోటపోతుల శ్రీజన్ 1000 మార్కులకు గాను 924 మార్కులు,ఇంటర్ ప్రథమ సంవత్సరము ఫలితాలలో ఎంపిసి కి చెందిన ఎండి అస్లాం,అభినయ్ 470 మార్కులకు గాను 440 మార్కులు, సీఈసీ కి చెందిన గుంపుల మానస 500 మార్కులకు గాను 476 మార్కులు,మెరుగు రక్షిత 464 మార్కులు సాధించారని తెలిపారు.వీరిని కళాశాల అధ్యాపకులు విజయ్ రహమాన్,దొరబాబు, సమ్మయ్య,రాజేందర్ తదితరులు అభినందించారు.



# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ స్కాలర్స్

**మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**

**జమ్మికుంట,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):** కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ను మంగళవారం ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన రిసర్చ్ స్కాలర్స్ హర్షిత,రంజని లు సందర్శించారు.రాష్ట్రంలో ఉన్న మార్కెట్లను సందర్శనలో భాగంగా జమ్మికుంట మార్కెట్ ను కూడా సందర్శించారు. వారిని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆహ్వానించారు. పత్తి మార్కెట్ యార్డులు పరిశీలించి రోజువారి జరిగే క్రయ,విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు.కాటన్ ఉత్పత్తి ఎలా జరుగుతుందని మద్దతు ధర రైతులకు ఏ విధంగా చెల్లిస్తున్నారని, జిన్నింగ్ మిల్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం,పాలకవర్గ సభ్యులు ఏన్ రాజా,దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్ లో గ్రాడ్యుయేషన్ ప్రతిభ పత్రాలు అందజేత.

**అక్షర అభ్యాసం, సామూహిక శ్రీమంతాలు.**

**కొండాపూర్,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):** మండల పరిధిలోని చర్ల గోపులారం అంగన్వాడి సెంటర్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అభివృద్ధి క్షేత్రాలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంస పత్రాలు సూపర్వైజర్ విమల అంగన్వాడి టీచర్ అనసూయ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ అందజేశారు.గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. వచ్చే సంవత్సరానికి ఇంటర్లో నమోదు కానున్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. పోషణ పక్షంలో భాగంగా పౌష్టికాహారం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి సెంటర్లో అందిస్తున్న సేవల గురించి పిల్లల తల్లిదండ్రులకు గ్రామస్తులకు తెలియజేశారు.




## నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సహకరించండి

**దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాల అభివృద్ధి పనులకు సహకరించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు పలు సమస్యలను విన్నవించారు. అలాగే పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రసిద్ధి గాంచిన ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయ అభివృద్ధి గురించి మరియు ఆలయంలో నిత్యం పూజలు నిర్వహించే ఒగ్గు పూజారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఛాంబర్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు మర్యాద పూర్వకంగా కలిసి, పలు సమస్యలను విన్నవించారు.






## కొత్తపల్లి అంగన్వాడీలో పోషణ పక్షం వేడుకలు

**లోపం తగ్గించేందుకు తల్లులకు అవగాహన కార్యక్రమం**

**జమ్మికుంట,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంట పట్టణ పరిధిలోని కొత్తపల్లి అంగన్వాడీలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా పోషణ లోపం తగ్గించేందుకు తల్లులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా మిల్లెట్స్ ఫుడ్,చిరుధాన్యాలు, మనకు అందుబాటులో దొరికే ఆకుకూరలు,పండ్లు,పాలు అంగన్వాడిలో ఇచ్చే బాలామృతం,బాలామృతం ప్లేస్ తీసుకోవడం వలన బాలింతలకు పోషణ ఎంత అందుతుందో ఎలా అందుతుందో వారు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు,కొత్తపల్లి అంగన్వాడీ టీచర్ పి కవిత,డి సుమతి,వీ సరోజన,టి రమాదేవి,కే రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన సిపిఎం నాయకులు

**ఏప్రిల్ 28న చలో కలెక్టరేట్**

**వలిగొండ,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28వ తేదీన సిపిఎం చలో కలెక్టరేట్ మహాదరణను నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. వలిగొండ మండలంలో మంగళవారం రోజున పులిగిల్ల, కేర్చుపెల్లి,వెలువర్తి గ్రామాల్లో మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 28న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల సమస్యలపై చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడిలక్ష్మారెడ్డి,కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి , కల్కూరి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## పట్లోళ్ల ఇంద్రారెడ్డి విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన సబిత ఇంద్రారెడ్డి

**మొయినాబాద్,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మున్సిపాలిటీ లోని పట్లోళ్ల ఇంద్రారెడ్డి విగ్రహానికి తన సతీమణి సబిత ఇంద్రారెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం అమే మీడియా తో మాట్లాడుతూ ఇంద్రరెడ్డి గొప్ప రాజకీయా నాయకుడు, కౌకుంట్ల గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో లోక్‌దళ్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయాడు. ఆయన తరువాత 1985లో టీడీపీలో చేరి చేవెళ్ళ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి ఎన్టీ రామారావు మంత్రివర్గంలో విద్యా,కార్మిక, ఉపాధి శాఖ మంత్రిగా పనిచేశాడు.ఆయన తరువాత 1989,1994లో జరిగిన ఎన్నికల్లో వరుసగా గెలిచి ఎన్టీ రామారావు మంత్రివర్గంలో హోం,జైళ్లు,అగ్నిమాపక శాఖ మంత్రిగా పనిచేశాడు.1995 ఆగస్టులో తెలుగుదేశం పార్టీలో జరిగిన సంక్షోభం సమయంలో, ఎన్టీ రామారావు పక్షాన నిలిచాడు.ఆయన ఎన్టీఆర్ మరణానంతరం 1996లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీలో చేరి లక్ష్మి పార్వతితో విభేదించి కాంగ్రెస్ పార్టీలో చేరాడు.పి.ఇంద్రారెడ్డి 1999 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ తరపున పోటీ చేసి నాల్గొవ సారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు.ఇంద్రారెడ్డి 2000 ఏప్రిల్ 22న ఓ వివాహానికి హాజరై తిరిగి వస్తుండగా శంషాబాద్ సమీపంలోని పాల్మకూరు గ్రామం వద్ద జరిగిన కారు ప్రమాదంలో మరణించాడు. ఈ సమాచారం అందుకున్న ప్రజలు కన్నీరు మున్నీరు అయ్యారు.చేవెళ్ల గడ్డ మీద ఆయనకు ప్రజల ఆదరణ వెలకట్టలేనిది.ఇప్పటికీ అంత గొప్పా నాయకుడు చేవెళ్ల గడ్డమీద పుట్టలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి,మొయినాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దా రెడ్డి వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సిద్ధాంతి నరసింహా గౌడ్,గణేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీహరి యాదవ్, నక్షత్రం జైవంత్,ఎంఎ రాహూఫ్, నర్సోతం రెడ్డి మాజీ సర్పంచ్, షేక్ మెహబూబ్,మాజీ సర్పంచ్,నర్సింహ రెడ్డి, దేశమల్ల ఆంజనేయులు, బస్వాపురం అంజయ్య గౌడ్, షాబాద్ శామ్,గునుగుర్తి దర్శన్,షాబాద్ ప్రవీణ్ కుమార్,పూసల పరమేష్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు,మాణిక్ రెడ్డి, అరవింద్ రాజక,కుమ్మరి రాము ఎఎంసి మాజీ డైరెక్టర్, పెంద్యాల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ యేన్కేపల్లి గ్రామ అధ్యక్షులు,కుమ్మరి శ్రీనివాస్, ఈ రవి ఉద్యమకారుడు,మొయినాబాద్ మండల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## క్షేత్రస్థాయి విచారణ వారసత్వ భూమి పట్టా మార్పిడి

**ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం:తహసిల్దార్ అశోక్**

**కొండాపూర్,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):** కొండాపూర్ తహసిల్దార్ నూతనంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెవెన్యూ కార్యాలయంలో పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పులిస్టాప్ పెడుతూ,సెలవు రోజులను సైతం లెక్కచేయకుండా పనులు చేయడంతో దరఖాస్తు దారులు ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. మంగళవారం సి. కోనాపూర్,గంగారం,గారకుర్తి గ్రామాలలోని వారసత్వ పట్టా మార్పిడి (పౌతి) కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి గ్రామాల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రిజిస్ట్రేషన్ పూర్తి చేసి వారికి పట్టా సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ప్రధానంగా రైతులు రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు ప్రక్రియ జరుగుతుందన్నారు.






## మెగా ఛాంపియన్ షిప్ 2025 రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలను విజయవంతం చేయాలి

**పోస్టర్ తో పాటు కరపత్రాన్ని ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**

**జమ్మికుంట,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):**తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో రిథమ్ డ్యాన్స్ అకాడమీ వారు నిర్వహిస్తున్న మెగా ఛాంపియన్ షిప్ 2025 పోటీలను విజయవంతం చేయాలని జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. మంగళవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రోగ్రాం కి సంబంధించిన పోస్టర్ తో పాటు కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఈనెల 26,27 తేదీలలో జమ్మికుంట పట్టణం డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు క్లాసికల్ వెస్ట్రన్ జానపదం మిమిక్రీ మరియు పాటల పోటీలను ఈ ప్రాంత కళాకారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. జమ్మికుంట ప్రాంతంలో ఇంత పెద్ద గొప్ప ప్రోగ్రాంని ఏర్పాటు చేసిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు,గ్రౌండ్ మాస్టర్ కలేగుర సంతోష్,ఆర్గనైజర్ చంటి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నకల్వల సింగిల్ విండో పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సుల్తానాబాద్,ఏప్రిల్ 22,(ప్రజాక్షేత్రం):**సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రెబ్బల్ దేవ్ పల్లి,చిన్న బొంకూర్,మియాపూర్, పెరకపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈఓ రమేష్,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసిలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత వీఐ లెనిన్ 155వ జయంతి వేడుకలు

**భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మర్రి వెంకట స్వామి**

**జమ్మికుంట,ఏప్రిల్ 22( ప్రజాక్షేత్రం):**హుజురాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ సోషలిస్ట్ రాజ్య నిర్మాత కామ్రేడ్ వీఐ లెనిన్ 155 వ జయంతి వేడుకల్ని హుజురాబాద్ సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మర్రి వెంకట స్వామి హజరై వీఐ లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నీవాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మర్రి వెంకట స్వామి మాట్లాడుతూ వీఐ లెనిన్ అక్టోబర్ విప్లవ మహా నాయకుడని కొనియాడారు. అదేవిధంగా వీఐ లెనిన్ ప్రపథమ సోషలిస్ట్ రాజ్య నిర్మాత పేదవర్గాల కోసం అనుక్షణం తపించిన యోధులని ప్రపంచ భావితరాలకు సోషలిజం వ్యవస్థపై నిరంతరం శ్రమించిన కృషివలుడని శ్రామిక వర్గ విప్లవం మొదలుకొని పెట్టుబడి దారి విధానాన్ని అంతమొందించేందుకు కార్మిక వర్గాలకు అనుగుణంగా రాజ్యం ఉండాలి పాటుపడిన ఒక బృహత్తరమైన శక్తి వీఐ లెనిన్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పంజాల శ్రీనివాస్,గొవిందుల రవి, లంకదాసరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు,రోగులకు మజ్జిగ పంపిణీ

**దాతలైన చిలకమర్తి రమణ,భాస్కర రావులని అభినందించి న డాక్టర్ సౌమ్య**

**ప్రత్తిపాడు,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం): కాకినాడ జిల్లా,**పత్తిపాడు సి హెచ్ సి లో మానవతా దృక్పథంతో వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం వైద్యం నిమిత్తం వచ్చే గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తిని తీర్చేందుకు వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి చిలకమర్తి చెల్లయ్యమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు చిలకమర్తి రమణ,భాస్కరరావులు సహాయం చేశారు.ఈ మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ సౌమ్య మైఖేల్ ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండలు ఎక్కువగా ఉండడంతో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు,రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు సహకరిస్తే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలైన చిలకమర్తి రమణ, భాస్కరరావులని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్దాల అంజి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## పౌష్టికాహారంతోనే ఆరోగ్యంఐసిడిఎస్ ప్రాజెక్ట్

**సిడిపివో పద్మావతి**

**ప్రత్తిపాడు,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):**బాలలకు ఆరోగ్యకరమైన జీవన శైలి నేర్పించాలని ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి అన్నారు. మండలంలోని రాచపల్లి గ్రామంలో గల అంగన్ వాడి సెంటర్ల నందు మంగళవారం పౌష్టిక పక్షోత్సవాల్లో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ కిషోర బాలికలకు పళ్ళు,కూరగాయలు తదితర ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను చేయాలని సూచించారు. అలాగే గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహారంలో గల తగు జాగ్రత్తలను చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ చక్రవేణి,అంగన్ వాడి వర్కర్లు,హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితునికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**సుల్తానాబాద్/ఎలిగేడు,ఏప్రిల్ 22,(ప్రజాక్షేత్రం):**ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కెందే కలమ్మహనుమంతు ల కుమారుడు కెందే శేఖర్ (21) అనే యువకుడు కరీంనగర్ లోని అపోలో ఆసుపత్రి లో చేరడంతో వైద్యులు పరీక్షించిన అనంతరం అతడి కుడి కాలును తొలగించి వేశారు.ఈ సందర్భంగా శేఖర్ మిత్రులు సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ సహాయం కోరగా వెంటనే స్పందించిన క్లబ్ ప్రతినిధులు మంగళవారం ఆసుపత్రిలో శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అతని తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ పూర్తిగా కోలుకున్న తర్వాత ప్రమాదంలో కోల్పోయిన కాలు స్థానంలో కృత్రిమ కాలును అమర్చడానికి తమ సాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు.అలాగే బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సేవా తత్పరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. అనంతరం సహకరించిన లయన్స్ క్లబ్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య, కోశాధికారి పూసాల సాంబమూర్తి,ఆడెపు సదానందం,బాధిత కుటుంబ సభ్యులు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు

- **ఆలయ ఈవో సుధాకర్**
- **చైర్మన్ ఇంగిలే రామారావు**

**జమ్మికుంట,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**కరీంనగర్ జిల్లా,ఇల్లందకుంట గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో 2025 శ్రీరామనవమి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా వేసిన హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహించారు .ఈ లెక్కింపు ద్వారా మొత్తం రూ. 20,69,829/ ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.అంతే కాకుండా 12 గ్రాముల మిశ్రమ బంగారం, 305 గ్రాముల మిశ్రమ వెండి, విదేశీ కరెన్సీగా 225 అమెరికన్ డాలర్లు,15 అరబ్ దిర్హామ్లు,1 కువైట్ దినార్,5 చైనా యువాన్లుగత సంవత్సరం హుండీ ఆదాయంతో పోల్చితే ఈ సంవత్సరం రూ. 2,94,257/ అధికంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమం పి. సత్యనారాయణపరిశీలకులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కరీంనగర్ డివిజన్. పర్యవేక్షణలో కె.సుధాకర్, కార్యనిర్వాహణాధికారి రీనోవేషన్ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సిబ్బంది, మడిపల్లి వాలంటీర్లు, శ్రీ రాజరాజేశ్వరీ సేవా సమితి జమ్మికుంట సభ్యులు కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ధర్మకర్తలు పరమేశ్వర్ రవి కిరణ్ గోపాల్ రెడ్డి మల్లేష్ కిషన్ రెడ్డి లావణ్య శ్రీనివాస్ చిరంజీవి రామ్ రెడ్డి నాగరాజు మధుకర్ రెడ్డి నారాయణరెడ్డి రాజేందర్ తిరుపతిరెడ్డి భక్తులు పాల్గొని సహకరించారు.



## మధిర సేవ సమితి ఆధ్వర్యంలో అన్విత జన్మదిన వేడుకలు

**ఖమ్మం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**మధిర సేవా సమితి ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు మనవరాలు అన్విత జన్మదిన వేడుకలు పటంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ నందు వృద్ధులు మానసిక వికలాంగులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ చిన్నారి అన్విత మరిన్ని వేడుకలు జరుపుకోవాలని ఆశీర్వదించారు. ఆదరణ సేవా ఫౌండేషన్ లో మనవరాలు జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందని ఆదరణ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు నిస్సిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వందనపు శ్రీనివాసరావు,మహంకాళి వెంకట శ్రీనివాసరావు,చల్లా సత్యనారాయణ,సామినేని రామనాథం,ఎస్.కె ఖాదర్, నకిరికంటి గోవిందు,వనపర్తి కళావతి,గురునాథం,మాచర్ల శ్రీనివాసరావు,చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్),చేబ్రోలు భాస్కర్ రావు,భూక్య శ్రీకాంత్, వెలుగోటి మాల్యాద్రి,బత్తుల రవీంద్ర,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.





## పోషణ పక్షంలో భాగంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే, దేశీయ ఆటవస్తుల ప్రదర్శన కార్యక్రమము

**ఖమ్మం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** 27 వ డివిజన్ శ్రీనివాస్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే మరియు దేశీయ ఆట వస్తువుల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లోని మూడు అంగన్వాడి స్కూల్ కేంద్రాలలో స్కూల్ టీచర్లు మరియు సిబ్బంది పిల్లల్ని మంచి క్రమశిక్షణతో వారికి చక్కటి ఆటపాటలతో చదువులు నేర్పుతున్న వారందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి , డివిజన్లోని పెద్దలు లాయర్ వేణుగోపాల్,తాటికొండ రంగారావు,రమా,జవాన్ దుర్గాప్రసాద్,శంకర్,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,అంగన్వాడి స్కూల్ పిల్లలు,టీచర్లు మమత,విజయ లక్ష్మి,జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.



## ఆరూరు అంగన్వాడి కేంద్రం3 లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**వలిగొండ,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో అంగన్వాడి 3 కేంద్రంలో మంగళవారం రోజున పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలమణి హాజరై మాట్లాడుతూ 3,6, సంవత్సరాల పిల్లలను కచ్చితంగా అంగన్వాడిలో చేర్పించాలి అన్నారు.పిల్లలకు అవసరమయ్యే వర్క్ బుక్స్ కిడ్స్ అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆర్ సుజాత,ఆశా,సంతోష్,ఏ ఎన్ ఎం శోభ రాణి,సంధ్య, పి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వాహన మేళా ద్వారా వాహన యజమానులకు బైక్ ల పంపిణీ

- వాహన మేళా ద్వారా వాహన యజమానులకు బైక్ ల పంపిణీ
- వివరాలు వెల్లడించిన సీపీ శంఖబ్రత భాగ్చి

**విశాఖపట్నం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** ఇది వరకు ఎన్నడూ లేని విధంగా పోలీస్ కమిషనరేట్ లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన మోటార్ వాహనాలను వాహన యజమానులకు "వాహన మేళా "ద్వారా వినూత్న రీతిలో పోలీసుల అందజేశారు.ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ శంఖబ్రత భాగ్చి వివరాలను వెల్లడించారు.వివిధ కేసులు సందర్భాలలో వాహనాలను పోలీస్ సీజ్ చేసిన అనంతరం, వాహన యాజమానులు వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ రిలీజ్ చేసుకోలేక పోతున్నందున వారి వాహనాలు చెడిపోయి నిరుపయోగంగా మారుతున్నందున ఈ మేళా ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా వాహన బాధితులకు అందజేయాలనే లక్ష్యంతో ప్రత్యేక వాహన మేళాలను ప్రజల ప్రయోజనార్థం నిర్వహించామని సిపి తెలిపారు.వాహన యజమానుల అడ్రస్లను ఆర్టీవో ఆఫీస్,పోలీస్ స్టేషన్లోని రికార్డుల ద్వారా సేకరించి స్పెషల్ టీంల ద్వారా అతి ప్రయాసతో యజమానులను గుర్తించామని తెలిపారు. మొదటి సారిగా ఫిబ్రవరి 19న మొదటి వాహన మేళాను నిర్వహించి అందులో 152 వాహనాలను సంబంధిత వాహన యజమానులకు అప్పగించినట్టు వెల్లడించారు. ఈ నాటి మేళా లో ట్రాఫిక్ విభాగం నుండి సీజ్ చేసిన 272 వాహనాలు, క్రైమ్ విభాగం నుండి సీజ్ చేసిన 37 వాహనాలు,లా అండ్ ఆర్డర్ విభాగం నుండి సీజ్ చేసిన 11 వాహనాలు మొత్తంగా 320 వాహనాలను నేడు అందిస్తున్నామన్నారు.నేడు వాహన మేళాలో 320 మంది వాహన బాధితులు లబ్ధి పొందుతున్నారని,ఇప్పటి వరకు మొత్తం 472 మంది వాహనాల బాధితులు ఈ మేళాల వల్ల లబ్ది పొందారని సిపి ఆనందం వ్యక్తం చేశారు. వాహనాలను బాధిత వాహన దారులకు అందజేయడంలో కలెక్టర్ రూమ్ సీఐ షేక్ హుస్సేన్ విశేష కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి లతా మాధురి, క్రైమ్ ఎడిసిపి మోహన్ రావు, క్రైమ్ ఏసీపీ లక్ష్మణరావు, ట్రాఫిక్ ఏ డి సి పి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

- జిల్లా రెవిన్యూ అధికారి పద్మ శ్రీ
- ముదిగొండ లో భూ భారతి సదస్సు పై అవగాహన కార్యక్రమం విజయవంతం




**ఖమ్మం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** ముదిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి సదస్సు పై అవగాహన సదస్సు నవ తేజ ఫంక్షన్ హాల్ లో మండల తహశీల్దార్ సునీతా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెవిన్యూ అధికారి పద్మ శ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మధిర వ్యవసాయ సంచాలకులు రవిచంద్ర,ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,ముదిగొండ మండల వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్,స్పెషల్ ఆఫీసర్ విజయ లక్ష్మి,ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఏప్రిల్ 14న భూభారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు.భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుల అనంతరం మే మొదటి వారంలో అధికారులు గ్రామాల వారీగా సదస్సులను ఏర్పాటు చేసి,అర్జీలు స్వీకరిస్తారని ఆధార్ కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయిస్తారని పేర్కొన్నారు. అనంతరం రైతులు అడిగిన భూ సమస్యలు సందేహాలను నివృత్తి చేస్తూ రైతులు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించి ప్రొజెక్టర్ ద్వారా హాజరైన రైతులందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రైతులు,మండల వ్యవసాయ శాఖ అధికారులు,గ్రామ పంచాయతీ సెక్రటరీలు, పోలీస్ శాఖ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ జయశ్రీ ని పరామర్శించిన ఏపిఎంఎఫ్ కార్యవర్గ సభ్యులు

**విశాఖపట్నం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** స్నేహం అంటే భుజం మీద చెయ్యి వేసి నడపడమే కాదు నీకు ఎన్ని కష్టాలువచ్చిన నీ వెనుక మేము వున్నాము అని భుజం తట్టి చెప్పడం,నీ కష్టంలో భాగం అవడం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) కార్యవర్గ సభ్యులు,జర్నలిస్టులు నిరూపించారు,విశాఖపట్నంకు చెందిన వైజాగ్ ఫోకస్ స్టాఫ్ రిపోర్టర్ జయశ్రీ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆపరేషన్ అయిన తరువాత తన నివాసానికి వచ్చారని తెలుసుకున్న తోటి రిపోర్టర్స్ ఎం.లత,వరలక్ష్మి,అనుపమ యాదవ్,శారా,కె. అప్పలరాజు ,యల్లపు సన్యాసి నాయుడు పలువురు కార్యవర్గ సభ్యులు పరామర్శించి ఆర్థికంగా కొంత నగదు రూ.9 వేలు చేయూతనిచ్చి ధైర్యం చెప్పారు. తనకు ఏమి అవసరం వున్నా మేము వున్నాము.. అని ఎపిఎం ఎఫ్ కార్యవర్గ సభ్యులు భరోసా ఇచ్చారు.



## భూ భారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథి గా హాజరైన మంత్రి పొంగులేటి

**వలిగొండ,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో మంగళవారం రోజున భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు.రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నదని,ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారిందని అన్నారు.అందుకే భూభారతి తీసుకొచ్చామని చెప్పారు.అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య,వేముల వీరేశం,అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఆర్జేసి విద్యార్థులు

**ఖమ్మం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**

ఇంటర్మీడియట్ బోర్డు మంగళ వారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి విద్యార్థులు వారి ప్రతిభ కనబరిచి సత్తా చాటారు.ఇందులో బైపిసి ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎస్. భానుమతి 429/440 మార్కులు ,బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి కె. రాకేష్ 968/1000 మార్కులు సాధించారు.అదేవిధంగా సిఈసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి.కార్తీక్ 938/1000, ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎం.సతీష్ కుమార్ 943/1000మార్కులు సాధించారు.కాగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు.ఈ కార్యక్రమం ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు

**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ మంత్రులను విమర్శించే స్థాయి మీది కాదు:జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య**

**ఖమ్మం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ పత్రిక సమావేశ ముఖ్య ఉద్దేశం నిన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఖమ్మం విచ్చేసి ఖమ్మం అభివృద్ధి పై ఖమ్మం మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే విరమించుకోవాలని లేని పక్షాన మీపై మహిళా కాంగ్రెస్ దీటుగా స్పందిస్తుందని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీని మీ పదేళ్ల అధికారంలో ఉండి ఏ ఒక్క పని ఏ ఒక్క హామీని నెరవేర్చని మీరు ఈరోజు తైతక్క మాటలు మాట్లాడుతూ కాలం ఎల్లపుచ్చుకుంటున్నారు మీ పార్టీ మీ ఎమ్మెల్యేలు మీ మాజీ మంత్రులు మీ మాజీ ఎమ్మెల్యేలు ఏ ఒక్కరు కూడా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు మీరు ఈ పదేళ్లు రాజగోపాల్ అనుభవించే ఈనాడు రాష్ట్రాన్ని అభాసు పాలు చేసి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని దేవాలయం మల్ల ఖమ్మం వచ్చి కలబొల్లి మాటలు చెప్పి ప్రజలను మాయపొచ్చాలనుకుంటే చూస్తూ ఊరుకోమని మీకు ఆల్రెడీ బుద్ధి చెప్పామని ఇలాంటి వ్యవహారాలు మానుకుంటే మంచిదని సభ ముఖంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ అధ్యక్షురాలు సుగుణ 24వ డివిజన్ అధ్యక్షురాలు భార్గవి 39వ డివిజన్ అధ్యక్షురాలు చంద్రిక మహిళా కాంగ్రెస్ నాయకులు రాయల కృష్ణవేణి,సంటి భవాని, బలుసు లక్ష్మి నసీమా, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వీధి సుబ్రమణ్యాం హత్య కేసుపై సిట్ హర్షణీయం.

**మిగిలిన అట్రాసిటీ కేసుల్లో కూడా పునర్విచారణ చేయాలి**
**విదసం డిమాండ్.**

**విశాఖపట్నం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** దళిత యువకుడు వీధి సుబ్రమణ్యంను హత్య చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు కేసుపై ఐపీఎస్ అధికారి దినేశ్ దేవరాజ్ పాటిల్ తో ప్రత్యేక దర్యాప్తుకు కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడాన్ని విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక హర్షాన్ని వెల్లుబుచ్చింది. ఈ సందర్భంగా విదసం, బహుజన సేన,భీమ్ సేన, బీఎస్ ఐ సంఘాల నేతలు పబ్లిక్ లైబ్రరీలో మంగళవారం సమావేశం అయ్యారు. సమావేశంలో విదసం నేత డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం దళితులపై చేసిన హత్యలు, దాడులపై గత ఏడాది అక్టోబర్ లో అమలాపురంలో బాధిత కుటుంబాలు అన్నిటిని విదసం ఒకే వేదిక మీదకు తెచ్చి పునర్విచారణ కోరిన విషయం గుర్తు చేశారు. విదసం ద్వారా బాధితులు చేసిన విజ్ఞప్తిపై ప్రభుత్వం స్పందించడం సంతోషం అన్నారు.బహుజన సేన రాష్ట అధ్యక్షుడు చందు మాట్లాడుతూ డాక్టరు సుధాకర్ హత్య కేసును మళ్ళీ విచారించాలని,కోడి కత్తి కేసులో కుట్ర కోణం లేదని ఎన్ ఐ ఎ స్పష్టం చేసినందున ఏపి పోలీసుకు బదిలీ చేసి కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని కోరారు.అలాగే శిరో మండనం కేసులో బెయిల్ మీద ఉన్న తోట త్రిమూర్తులుపై హైకోర్టు లో క్రాస్ అప్పీల్ వేయాలని విజ్ఞప్తి చేశారు.అమరావతి ఉద్యమ దళితులపై పెట్టిన అట్రాసిటీ కేసులు బేషరతుగా ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సభ్యులు కొరమాటి చిన్నారావు,జాజి ఓంకార్, రూపక నాయక్,మల్లయ్య రాజు,బొద్దు కృష్ణ,రవిసంతోస్ తదితరులు పాల్గొన్నారు.




# అధిక సంతానానికి ప్రాధాన్యమిచ్చి ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలి

- రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి.
- ఘనంగా పోషణ్ పఖ్వాడా -2025

**విశాఖపట్టణం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** జనాభా వృద్ధి సిద్ధాంతాన్ని,మేనేజ్మెంటు విధానాన్ని అర్థం చేసుకొని అధిక సంతానానికి ప్రాధాన్యం ఇవ్వాలని ,ఒక్కరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు.ఉడా చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం జరిగిన పోషణ్ పఖ్వాడా 2025 రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇద్దరు లేదా ముగ్గురు,అంతకంటే ఎక్కువ అనే నినాదాన్ని ఇవ్వాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్నా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు ఆగవని, సంక్షేమ పథకాలపై ప్రభావం ఉండబోదని మంత్రి స్పష్టం చేశారు.దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వు కూడా వెలువడినట్లు మంత్రి గుర్తు చేశారు.మహిళలు ఆరోగ్యంగా,ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమని ఇప్పటికే మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశాలకు గ్రాట్యుటీ,మట్టి ఖర్చుల విషయంలో సానుకూలంగా వ్యవహరించారని,వివిధ రకాల నిధులు మంజూరు చేశారని చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను అర్థం చేసుకొని క్షేత్రస్థాయి సిబ్బంది కష్టపడి పని చేయాలని ఐసీడీఎస్, వైద్యారోగ్య శాఖల అధికారులు సమన్వయం వహించి సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు.అంగన్వాడీల ద్వారా క్రమం తప్పకుండా గర్భిణులకు,పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పర్యవేక్షించాలని చెప్పారు. పోషణ్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా మొదటి 1000 రోజులు పిల్లల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఊబకాయం లేని పిల్లలు ఉండేలా,ఆరోగ్యకర వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.పోషణ్ ట్రాకర్, సమాజ స్థాయిలో తీవ్రమైన, మితమైన పోషక లోపాలతో బాధపడుతున్న పిల్లలను గుర్తించడానికి నిర్దేశించిన సీఎంఏఎం మాడ్యూల్ను అమలు పటిష్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. పిల్లల పెంపకం విషయంలో పక్షపాతం వద్దని ఆడ,మగ అనే తేడా చూపించరాదని తల్లిదండ్రులకు మంత్రి హితవు పలికారు.టీవీ,ఫోన్ల వినియోగానికి పెద్దలు దూరంగా ఉంటూ పిల్లన్ని కూడా దూరంగా ఉంచాలన్నారు.క్రమశిక్షణతో పెంచాలని వారి ముందు తప్పులు చేయరాదని హితవు పలికారు.జపాన్ దేశంలో మాదిరిగా ఇక్కడి పిల్లలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, మంచి విలువలు,ఆరోగ్యకర అలవాట్లను నేర్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఐసీడీఎస్,యూడీసీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అధికారులు,మంత్రి ఐసీడీఎస్ సిబ్బంది తయారు చేసిన వివిధ రకాల పోషకాహారాల స్టాళ్లను సందర్శించారు. పోషణ్ పఖ్వాడా 2025కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి, అందరూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మంత్రి చేతుల మీదుగా పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.కళాజాత బృందం ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ.సూర్యకుమారి, డైరెక్టర్ వేణుగోపాల్, విజయ వాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి ఆర్. రాజేంద్ర బాబు,యునిసెఫ్ ప్రతినిధి రేషా ఎన్ దేశాయ్, ఐసీడీఎస్ జేడీ చిన్మయిదేవి, పీడీ జయదేవి,యూసీడీ పీడీ సత్యవేణి,డీఎం హెచ్వో పి. జగదీశ్వరరావు,ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల ఐసీడీఎస్ అధికారులు,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మూడురోజుల అంతర్జాతీయ కార్యాశాల

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):**

గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ,చింతలపూడిలోని ఆంగ్ల శాఖ మరియు జవహర్ నలెడ్జ్ సెంటర్ (జే.కె.సి) సంయుక్తంగా,ఐ క్యు ఎ సి ఆధ్వర్యంలో "గ్లోకల్ తరం కోసం ఆంగ్ల భాష" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ కార్యాశాల ఏప్రిల్ 23 నుండి25,2025వరకునిర్వహించనున్నారు.ఈ కార్యాశాల హైబ్రిడ్ మోడ్లో జరుగుతుంది .(ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మాధ్యమాలలో). దీని ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రపంచస్థాయి భాషగా ఆంగ్ల భాషను నేర్పించడమే కాకుండా, స్థానిక సాంస్కృతిక విలువలతో కలిపి భాషను ఉపయోగించే విధానాన్ని అవగాహన చేయడం.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాసరావు గారి నేతృత్వంలో జరుగుతోంది. డా. సయ్యద్ మిర్ హసీమ్,ఐ క్యు ఎ సి డైరెక్టర్ మరియు కార్యాశాల కన్వీనర్,ఈ కార్యాశాల గ్రామీణ విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల అవగాహన పెంచి, వారిని విద్యా, ఉపాధి రంగాలలో ముందుకు నడిపించేందుకు ఉపయోగపడుతుందన్నారు. బోడా శ్రీనివాసరావు,ఆంగ్ల శాఖ విభాగాధిపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, పి. కల్పన, జే.కె.సి మెంటార్ మరియు కార్యశాల కో కన్వీనర్ సంయుక్తంగా ఈ కార్యాశాలను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అమెరికా మరియు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి రిసోర్స్ పర్సన్లు పాల్గొంటారని తెలిపారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో మాట్లాడే ఆంగ్ల భాష,డిజిటల్ కమ్యూనికేషన్, సృజనాత్మక రచన,ఉపాధికి అవసరమైన ఆంగ్ల నెపుణ్యత వంటి అంశాలపై ఆసక్తికరమైన సెషన్లు జరుగుతాయి.ఈ కార్యక్రమం విద్యార్థులకు, అధ్యాపకులకు, పరిశోధకులందరికీ ఉపయోగపడేలా ఏర్పాటు చేయబడింది.ఈ కార్యశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.



## పేద మహిళ పెద్దకర్మకు వాసుపల్లి రూ.5 వేలు ఆర్థిక సాయం

**విశాఖపట్నం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**దక్షిణ నియోజకవర్గం 36వ వార్డులో నివాసముంటున్న గుమ్మడి పెంటమ్మ పెద్ద కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆర్థిక సాయం అందించారు.ఆశీలమెట్ట కార్యాలయంలో మంగళ వారం ఉదయం మృతి చెందిన గుమ్మడి పెంటమ్మ కుమారులకు సొంత నిధులు ఐదువేల నగదును అందజేశారు.గతంలో ఆమెకు మెడికల్ ఖర్చులకు కూడా వాసుపల్లి గణేష్ కుమార్ ముందుకు వచ్చి చేయూతనందించారు.ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ అత్యధిక పేదలు ఉండే దక్షిణ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో నాన కష్టాలు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు.డ్రైనేజీ, కాలువలు రోడ్లపైకి వచ్చి ప్రజలు అనారోగ్యంకి గురవుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేరన్నారు.గతంలో జగన్మోహన్ రెడ్డి అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలతో ప్రజలు సంతోషంగా ఉండేవారన్నారు. నేడు మాయమాటలతో అధికారంలోకి వచ్చినా కూటమి ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అందించలేకపోతున్నారన్నారుకేవలం అధికార దాహంతో విశాఖలో జీవీఎంసీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం కోసం ముప్పతిప్పలు పడ్డారన్నారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వ 10 నెలలనే కుంటిపడిన పాలనలో ప్రజలు మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని వాసుపల్లి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే చింతల ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలను సోమవారం ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలతో, గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల కృషివల్లేనే నన్ను ఈ స్థాయికి తీసుకురావడం జరిగింది అన్నారు. ప్రజలు తనపై చూపిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, మాజీ కౌన్సిలర్లు సాతాని శ్రీశైలం, ఆకుల శివ, ఇంద్రమోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీలు సురవరం మాధవరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్సాన్‌పల్లి రెసిడెన్షియల్ కళాశాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థునీలు

**సిద్దిపేట టౌన్ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** ఎన్సాన్పల్లిరెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థినిలు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు . కళాశాల కు చెందిన విద్యార్థులు అమూల్య ,వైష్ణవి లు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. బైపీ సి లో భూమిక 436 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది ఇంటర్ రెండవ సంవత్సరంలో ఇంద్రజ, అశ్విని లు 990 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు బై పిసి లో దీపిక 993 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ చాటారు ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



**చౌటుప్పల్,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి డి.నాగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కలిసి ప్రారంభించారు.సంఘ అధ్యక్షులు మాట్లాడుచూ పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో(12) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని విధిగా ఆరబెట్టుకోవాలని తాలు,పెద్ద, రాళ్లు లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు. మండల వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన సందర్భంగా రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే (6) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 51 మంది రైతుల నుండి 5920 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లుకు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్ , ఎండ్ గౌస్ ఖాన్ మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ, వరకాంతం జంగారెడ్డి,పన్నాల రాజారెడ్డి,సుర్కంటి మోహన్ రెడ్డి,ఊదరి రమేష్,సురుగు శ్రీనివాస్ గౌడ్,చీమర్ల లింగస్వామి,కుంటి గణేష్,బొమ్మ మైసయ్య , బొమ్మ సాలయ్య, సుర్కంటి సత్తిరెడ్డి,పిన్నింటి శ్రీనివాసరెడ్డి,సుర్కంటి రవీందర్ రెడ్డి,బొమ్మ లింగస్వామి,గట్టు సుధాకర్,ఏ.ఈ.ఓ పి.వెంకటేష్,కార్యదర్శి వై.రమేష్ ఇన్చార్జులు అనిల్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

**వికారాబాద్, ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** ప్రస్తుత వేసవిలో వికారాబాద్ జిల్లాలో నీటి కొరత లేకుండా, సమృద్ధిగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య లు పాల్గొని వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజా అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫరా చేపట్టాలన్నారు. నీటి కొరతను అధిగమించేందుకు గాను ప్రభుత్వం అధిక నిధులను కేటాయించడం జరుగుతుందని స్పీకర్ తెలిపారు. నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా అవసరమైన బోర్ల మరమ్మత్తు పనులను చేపట్టాలని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా అందించే ఓ హెచ్ఆర్ నీటి ట్యాంకులను శుభ్రం చేస్తూనాణ్యమైననీటినిసరఫరా చేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు కష్టపడి ప్రత్యేక కార్యచరణతో పనిచేసి ప్రజలకు సేవలందించాలని ఆయన తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్ ల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న రైతులను ఇబ్బందికి గురిచేయకుండా త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి పేదవారికి గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు వర్తించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాను పరిగణనలో తీసుకొని ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారుల దృష్టికి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేపట్టాలని స్పీకర్ అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ యువ వికాస్ పథకం కింద యువతకు ఉపాధి కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పీకర్ సూచించారు. సన్న బియ్యం ను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలని స్పీకర్ తెలిపారు. సన్న బియ్యం కొనుగోలుకు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం నూతన చౌకధర దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అకాల వర్షాల వల్ల పంట నష్ట జరిగిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని స్పీకర్ తెలిపారు. పంటలు వేసే సమయం ఆసన్నమైనందున రైతులకు ఎరువులు, విత్తనాలు గోదాముల్లో అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఇప్పటికే మంజూరైన రహదారుల నిర్మాణాల పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పీకర్ సూచించారు. సమీక్ష సమావేశంలో సంక్షేమ వసతి గృహాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలు, పెయింటింగ్ వేసిన దృశ్యాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా డిఎస్సిడబ్ల్యూఓ మల్లేశం వివరించారు. తదనంతరం సంక్షేమ వసతి గృహాలకు స్పీకర్ చేతుల మీదుగా వంట సామాగ్రిని అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజాప్రతినిధులతో భేటీ అయిన మంత్రి నాదెండ్ల మనోహర్


**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):**జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లాలోని ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నియోజకవర్గాల ఇన్చార్జీలతో,ఆర్ అండ్ బీ అతిథి గృహంలో భేటీ అయ్యారు.ఈ కార్యక్రమంలో మంత్రి కోలుసు పార్థసారథి,సహచర ఎమ్మెల్యేలు,దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






## జర్నలిస్ట్ జయశ్రీ ని పరామర్శించిన ఏపిఎంఎఫ్ కార్యవర్గ సభ్యులు

**విశాఖపట్నం,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** స్నేహం అంటే భుజం మీద చెయ్యి వేసి నడపడమే కాదు నీకు ఎన్ని కష్టాలువచ్చిన నీ వెనుక మేము వున్నాము అని భుజం తట్టి చెప్పడం,నీ కష్టంలో భాగం అవడం ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) కార్యవర్గ సభ్యులు,జర్నలిస్టులు నిరూపించారు,విశాఖపట్నంకు చెందిన వైజాగ్ ఫోకస్ స్టాఫ్ రిపోర్టర్ జయశ్రీ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆపరేషన్ అయిన తరువాత తన నివాసానికి వచ్చారని తెలుసుకున్న తోటి రిపోర్టర్స్ ఎం.లత,వరలక్ష్మి,అనుపమ యాదవ్,శారా,కె.అప్పలరాజు ,యల్లపు సన్యాసి నాయుడు పలువురు కార్యవర్గ సభ్యులు పరామర్శించి ఆర్థికంగా కొంత నగదు రూ.9 వేలు చేయూతనిచ్చి దైర్యం చెప్పారు.తనకు ఏమి అవసరం వున్నా మేము వున్నాము.. అని ఏపిఎం ఎఫ్ కార్యవర్గ సభ్యులు భరోసా ఇచ్చారు.



## భోగోలు ఐ సి ఎం హై స్కూల్ హెచ్ఎం పాతూరి రామ్మోహన్రావు సన్మాన సభ.

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 22 (ప్రజాక్షేత్రం):**

లింగపాలెం మండలంలోని బోగోలు ఐ. సీఎం హైస్కూల్లో హెచ్ఎం గా పనిచేస్తున్న పాతూరు రామ్మోహన్రావు పదవీ విరమణ సందర్భంగా రంగాపురం గ్రామంలోని కళ్యాణ మండపంలో పదవి విరమణ సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామారావు,ఎస్ ఎం హై స్కూల్ కరస్పాండెంట్ అమృతరావు,మాజీ హెచ్ఎం వి కమల భాయ్. ఉపాధ్యాయులు మల్లెమొగ్గల రామచంద్రరావు,సతీష్,నగరం శ్రీను,సల్మాన్ రాజు ,గ్రామ పెద్దలు,గరిమళ్ళ చలపతిరావు,దయ్యాల నవీన్ బాబు,రాప్రోలు రాము వేణు, చలమాల నాగేశ్వరరావు, వేంపాటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల..

**హైదరాబాద్,ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి.ఇంటర్ ఫస్ట్,సెకండ్ ఈయర్ ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు.విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్‌లో 66.89 శాతం, సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని,రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఇంటర్ బోర్డు వారం గడువు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.కాగా, ఇంటర్ మొదటి ,రెండవ సంవత్సరానికి మొత్తం 9,97,012 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలు విడుదల చేసిన అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..ఇంటర్ ఫలితాలకోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక నమస్కరాలు తెలియజేశారు. ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరానికి మొత్తం విద్యార్థులు 9,97,012 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు.ఇంటర్ ఫస్టియర్‌లో 66.89 శాతం ఉత్తీర్ణత సాధించగా సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఇంటర్ ఫలితాల్లో గత ఏడాది కంటే పాస్ పర్సంటేజ్ పెరిగిందన్నారు.ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలదే పై చేయి అని అన్నారు.ఇంటర్ ఫస్టియర్‌లో బాలికలు 73 శాతం ఉత్తీర్ణత శాతం సాధించగా,ఇంటర్ సెకండియర్‌లో 77.73 శాతం బాలికలు పాస్ అయ్యారని భట్టి విక్రమార్క వెల్లడించారు.



# జగ్గారెడ్డి దాతృత్వం.. క్యాన్సర్ బాధితురాలికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం

**మాస్ లీడర్ జగ్గారెడ్డి మరోసారి తన : మంచి మనసును చాటుకున్నారు.**

సంగారెడ్డి ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):మాస్ లీడర్ జగ్గారెడ్డి మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స చేయించుకోలేక పోతున్న బాధితురాలికి తానున్న అంటూ భరోసా నందించాడు. చికిత్స కోసం అవసరమైన రూ.10 లక్షలను స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి అందజేశాడు. సదాశివపేట కు చెందిన ఆమని గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతుంది. ఆమె భర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లలతో బతుకు దయనీయంగా మారింది. అందులో ఆమెకు క్యాన్సర్ వ్యాధి రావడంతో ఇప్పటి వరకు రూ.7 లక్షల అప్పులు చేసింది. విషయం తెలుసుకున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మంగళవారం బాధితురాలు ఇంటికి వెళ్లి తక్షణ సాయంగా రూ.10 లక్షల అందజేసి మంచి మనసును చాటుకున్నారు. తనకున్న వ్యాధితో నరకం అనుభవించి ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నట్లు ఆమని జగ్గారెడ్డి తో బోరున విలపిస్తూ చెప్పింది. ఇలాంటి భయం అవసరం లేదంటూ నేనున్నానంటూ జగ్గారెడ్డి ఆమెకు భరోసాను అందించారు.

**క్యాన్సర్ స్క్రీనింగ్ గొప్ప ఆలోచన**

సీఎం రేవంత్ రెడ్డి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించాలని తీసుకున్న నిర్ణయం మంచిదని జగ్గారెడ్డి అన్నారు. తనకు సాయం చేసి, వీడియోలు, ఫోటోలు తీయించుకునే అలవాటు లేదన్నారు. కానీ ఈ సమస్య పది మంది దృష్టికి రావాలని మీడియా దృష్టికి తీసుకు వచ్చానన్నారు. పేదలకు ఇలాంటి రోగాలు వస్తే, కనీసం చికిత్స చేయించుకోవడానికి పైసలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి నిరుపేద క్యాన్సర్ బాధితులకు అండగా నిలిచేందుకు దాతలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. క్యాన్సర్ బాధితులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులు, ట్రీట్ మెంట్ కోసం నిరుపేద క్యాన్సర్



బాధితులు పడుతున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి ఏప్రిల్ :22 నమ్మి ఓట్లు వేసి మూడుసార్లు గెలిపిస్తే ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అధికార దాహం కోసం తండ్రీకొడుకులు పాకులాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ తీవ్రంగా విమర్శించారు.సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ను నమ్మి గజ్వేల్ ప్రజలు మూడుసార్లు గెలిపిస్తే ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ఫామ్ హౌస్ నుండి గజ్వేల్ ప్రజల సమస్యలు పరిష్కరించాలని రెండుసార్లు సీఎం హోదాలో ఉండి పట్టణ ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయలేదని రెండు వందల మీటర్ల రింగ్ రోడ్డు పూర్తి చేయలేదని ఇంద్ర పార్క్ కోట మైసమ్మ రోడ్డు పూర్తి చేయలేదని మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క వార్డులోనైనా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిసి రోడ్లు పూర్తి చేశారా అని ఆయన ప్రశ్నించారు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన బంగ్లాలు బూతు బంగారు గా మారాయని ప్రజలకు అవసరం లేకుండా బస్టాండ్ మహతి ఆడిటోరియం నిర్మించారని ఎడ్యుకేషన్ హబ్ లో అసంపూర్తి నిర్మాణాలు చేపట్టడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందన్నారు. గత ఏడాది కాలం నుండి కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయకుండా ఆర్థికంగా నష్టపరుస్తున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గజ్వేల్ నియోజకవర్గానికి నిధులు తెస్తూ సిసి రోడ్లు ప్రజల మంచినీటి అవసరాల కోసం మంచినీటి బోర్లు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కెసిఆర్ కు రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా ఉన్న గజ్వేల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తించాలని ఇప్పటికైనా ప్రజల సమస్యలు తీర్చడానికి కృషి చేయాలని నక్క రాములు గౌడ్ కేసీఆర్ ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అక్కారం యాదగిరి, అజ్గర్, మన్నె అరుణ్ కుమార్, శ్రావణ్ కుమార్, దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎమ్మెల్యే సబిత

చేవెళ్ల ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):ఇంద్రారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ఆయన అడుగు జాడలో నడవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటి కేంద్రంలోని అయన విగ్రహానికి కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డితో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంద్రారెడ్డి అందరి నుండి దూరమై 25 ఏళ్లు కావొస్తున్న ఇంకా ప్రజల గెండెల్లో ఉన్నాడని తెలిపారు. ఇంద్రారెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పేదల అభివృద్ధి కి కృషి చేశారన్నారు. చేవెళ్ల ప్రాంత ప్రజల గుండెల్లో ఇంద్రారెడ్డి కుటుంబం చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ఇంద్రన్న అడుగుజాడల్లో నడుస్తూ ఆయన అశయ సాధనలో ముందుకెళ్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, సీనీయర్ నాయకులు కార్తీక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ప్రసాద్, మండల అధ్యక్షుడు ప్రభాకర్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నరహరిరెడ్డి, ప్రభాకర్, శివారెడ్డి, హన్మంత్ రెడ్డి, జహంగీర్, మల్లారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ చారి, చేవెళ్ల మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్లు గిరిధర్ రెడ్డి, నర్సిములు, మాజీ డైరెక్టర్లు తెలుగు వెంకటేష్, మహేశ్, సాయినాథ్, గుడి మల్కార్ డైరెక్టర్లు మంగలి యాదగిరి, నాయకులు గుడెన్నోళ్ల మాణీక్యం, మహేందర్ రెడ్డి,అర్ధశేఖర్ రెడ్డి, కృష్ణయ్య, మాదవ గౌడ్, శ్రీనివాస్, గుడిపల్లి శేఖర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఎల్లయ్య, రాంప్రసాద్, వెంకటేష్, గని, తదితరులు ఉన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో 95, 0 0 0, ఎకరాల్లో పంట సాగు.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం): జిల్లాలో ఈ సంవత్సరం యాసంగిలో సుమా95,000 వేల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేయగా, సుమారు 2, 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా, వేశారు, ఇప్పటికే 50 శాతం కోతలు పూర్తయిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, కూడా ఇప్పటికే జిల్లాలో కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉండగా, షాద్ నగర్, నియోజకవర్గం లో3, ఆమనగల్లో,1 ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు, దీంతో గిట్టుబాటు ధర వస్తుందనుకున్న అన్నదాతకు నిరాశేమిగిలింది, ఈ ఆసంగిలో ఓవైపు అనావృష్టి, అతివృష్టి, రైతులను నిండా ముంచింది, తీసుకొచ్చిన అప్పులు కూడా తీరని పరిస్థితి నెలకొంది, దళారుల ధర, రూ, రెండువేల లోపే గ్రామాల్లో దళారుల రైతుల నుంచి క్వింటాలకు రూపాయలు 2,000, ధర మాత్రమే చెల్లించి ధాన్యాన్ని కొంటున్నారు, ఏకంగా రైతుల కల్లాల వద్దకు వెళ్లి సేకరిస్తున్నారు, ధాన్యం పచ్చిగా ఉందని, తాలు ఎక్కువగా ఉందని, సాకుగా చూపించి క్వింటాల్ కు, రూ, 2,000 కంటే ఒక్క రూపాయి చెల్లించడం లేదు, కాగా, ప్రభుత్వం క్వింటాలుమద్దతు ధర రూ, 2,320, రూపాయలు నిర్ణయించింది, వ్యాపారులు రైతుల నుంచి తక్కువ ధరకురైస్ మిల్లుల యజమానులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు, ఇప్పటికే జిల్లాలో మంచాల, యాచారం, మాడుగుల, అమగల్ , తలకొండపల్లి, షాద్నగర్, కుందూరు, కేశంపేట షాబాద్, చేవెళ్ల, శంకర్ పల్లి, తదితర ప్రాంతాల్లో జోరుగా వరి కోతులు సాగుతున్నాయి, ఇక్కడ 50 శాతం పైగానే కోతులు పూర్తయిన కొనుగోలు కేంద్రాలు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు, త్వరలో 26 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, జిల్లాలోని రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు త్వరలోనే 26 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం, ఇప్పటికే షాద్నగర్, ఆమనగల్, ప్రాంతాల్లో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసాం, ఐకెపి సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నాం, ధాన్యం గ్రేడ్ వన్, క్వింటాల్కు, రూ, 3,220, గ్రేట్ టు, 2,300 కు వందలకు, క్వింటాల్ చొప్పున మద్దతు ధర , చెల్లించి కొంటామని రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై డిఎం గోపికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు.

# సమస్యల పరిష్కారం కోసమే కార్మికులం దరం పోరాటం చేసినప్పుడే పరిష్కారం అవుతాయి...


- ఈ నెల 25న హైదరాబాద్ లో రాష్ట్ర సమావేశం
- బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట్ల పర్శరాములు



ప్రజాక్షేత్రం సిద్దిపేట ఏప్రిల్ :22 భవన నిర్మాణ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికుల అందరం కలిసి పోరాటం చేసినప్పుడే మన సమస్యలు పరిష్కారం అవుతాయని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట్ల పర్శరాములు పిలుపునిచ్చారు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ..... ఈ నెల 25 న హైదరాబాద్ ఏసు రావు నగర్ కమ్యూనిటీ హాల్ లో భవన నిర్మాణ రంగాల కార్మికుల రాష్ట్ర సమావేశం ఉదయం 11 గంటలకు జరుగుతుందని తెలిపారు.భవన నిర్మాణ కార్మికులకు తంబు విధానాన్ని తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని ఇబ్బందుల పాలు చేస్తుందని తెలిపారు. సంక్షేమ బోర్డుకు సాంకేతిక లోపాల వల్ల సంక్షేమ ఫలాలు సకాలంలో అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు 60 సంవత్సరాల నిండిన భవన నిర్మాణ కార్మికులకు ప్రతీ నెలా రూ. 5 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుని కి లేబర్ కార్డు తీసివేయకుండా లైఫ్ లాంగ్ ఉంచాలని డిమాండ్ చేశారు .కేంద్ర ప్రభుత్వం కార్మికులపై కక్షసాదిపులకు పాల్పడుతూ చిన్నచూపు చూస్తుందని తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్న భవన నిర్మాణ రంగాల కార్మికులను పట్టించుకోవడం లేదని తెలిపారు భవన నిర్మాణ రంగాల కార్మికుల పిల్లలకు పై చదువులు చదవడానికి సహకరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డుకు సాంకేతిక లోపాల వల్ల సంక్షేమ ఫలాలు సకాలంలో అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు లేబర్ బోర్డు కు చైర్మన్ లేక పోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ప్రమాద వశాత్తు చనిపోయిన కార్మికుల కుటుంబాలకు డబ్బులు రావడం లేదని తెలిపారు.కార్మికుల పిల్లల పెండ్లిలు చేస్తే ఆ డబ్బులు రావడం లేదని తెలిపారు కార్మికుల భార్యలు డెలివరులైతే ఇద్దరు పిల్లలకు వచ్చే డబ్బులు అవి కూడా రావడం లేదని తెలిపారు. కార్మికుల కార్డులు రెన్యువల్ చేయడం లేదు, కొత్త కార్డులు జారి చేయడంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు . ఇట్టి విషయంలో కార్మిక కమిషనర్ ను కలిసి ఎన్నోసార్లు భవన నిర్మాణ కార్మికుల బాధలను కమిషనర్ కు ఎన్నిసార్లు విన్నవించుకుంటే ఇగ చేస్తాం అగజేస్తాం అంటూనే తప్ప తప్పించుకుంటూ కార్మికులకు సరియైన న్యాయం చేయడం లేదని ఆరోపించారు కార్మిక శాఖ మంత్రిగా ఇప్పటివరకు నియమించక పోవడంతో కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారుకార్మిక నాయకుని లేబర్ బోర్డు చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు రాబోయే భవిష్యత్తులో భవన నిర్మాణ రంగాల కార్మికుల హక్కుల కోసం సంఘం ముందు ఉండి పని చేస్తుందని పోరాడుతామని తెలిపారు ఈ నెల 25 ను హైదరాబాద్లో జరిగే రాష్ట్ర సమావేశంకు కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర నాయకులు జుబేర్ పాషా**



ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి ఏప్రిల్ :22వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న జరగనున్న రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు జుబేర్ పాషా అన్నారు. ములుగు మండల కేంద్రంలో మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ లో జరగబోయే రజతోత్సవ సభకు రావాలని తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలన పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, రేవంత్ పరిపాలనపై ప్రజలు విసుగు చెందారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటును ప్రజలు గుర్తించారని, రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తిగా రైతు రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా ఇవ్వలేదని, కళ్యాణ లక్ష్మి తులం బంగారం అని చెప్పి రాష్ట్రంలో ఎక్కడా కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, నిరుద్యోగులకు క్యాలెండర్ అని చెప్పి ప్రస్తుతం ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా ప్రజా పాలన సమయాన్ని వృధా చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పరిపాలనలో ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ప్రతి నిత్యం ప్రజల కోసం, రైతుల కోసం ఆలోచించిన మనసున్న నాయకులు కేసీఆర్ మాత్రమేనని గుర్తు చేశారు. వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.




# బొమ్మ హెలికాప్టర్ ఎగరలేదు.. స్టేషన్‌కు వెళ్లిన 10 ఏళ్ల బాలుడు!

**ఓ బాలుడు చేసిన పని ఇప్పుడు అందరికీ షాక్ ఇచ్చింది.**

కంగ్టి ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం): సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలో ఓ బాలుడు చేసిన పని ఇప్పుడు అందరికీ షాక్ ఇచ్చింది. ముద్దుగా నవ్విస్తోంది కూడా! కంగ్టి సిద్దేశ్వర స్వామి జాతర సందర్భంగా అమ్మమ్మ ఇంటికి వచ్చిన 10 ఏళ్ల వినయ్ రెడ్డి తాతతో కలిసి జాతరలో భాగంగా హెలికాప్టర్ బొమ్మ కొనుగోలు చేశాడు. ఖరీదు రూ.300 పెట్టి కొన్న బొమ్మ ఎగరకపోవడంతో అదే షాప్‌కు వెళ్లి మార్చుకున్నాడు. రెండోసారి బొమ్మ కూడా ఎగరకపోవడంతో మూడోసారి వెళ్లగా మళ్లీ మరో బొమ్మ ఇచ్చారు. కానీ మళ్లీ... ఫలితం అదే! ఇక భరించలేని చిన్నారి, "ఇది మోసమే!" అంటూ డైరెక్ట్‌గా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసేశాడు. చిన్నారిని చూసి పోలీసులు ఆశ్చర్యపోయారు. వెంటనే ఒక కానిస్టేబుల్‌ను జాతరకు పంపారు కానీ అప్పటికే షాపుదారుడు అక్కడ లేరు. చివరికి బాలుడి తాతను పిలిచి చిన్నారిని ఓదార్చి ఇంటికి పంపించారు.బొమ్మ కోసం పోలీస్ స్టేషన్ వెళ్లిన వినయ్ రెడ్డి పై నెటిజన్లు ఫిదా! "ఇదే ధైర్యం నేటి పిల్లల్లో ఉన్నది" అంటున్నారు కొందరు.

# మనిషి మనుగడకు ఓపిక చాలా ముఖ్యం

**గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా**




ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి ఏప్రిల్ :22 గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లకు నర్సులకు, మరియు సిబ్బందికి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్ ఇవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, షీటీమ్ బృందం. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత, చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని ఉద్యోగాలు నిర్వహించాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో, యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన షీటీమ్ సిబ్బందికి సమాచారం అందించాలని లేదంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగితే మౌనంగా ఉండి భరించవద్దని తెలిపారు. ప్రతి సమస్యకు తప్పకుండా పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ అన్నపూర్ణ, డాక్టర్ మంజుల, హాస్పిటల్ సిబ్బంది, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య , కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా

శంషాబాద్ ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం): అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ కాటేదాన్ లోని సర్వేనెంబర్ 186 నుంచి 178 ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు షెడ్లు నిర్మించారని ఫిర్యాదు రావడంతో రాజేంద్ర నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ఆదేశాలతో మంగళవారం టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ జిహెచ్ఎంసి సిబ్బందితో వెళ్లి మూడు జెసిబి లతో భారీ పోలీసు బందోబస్తు మధ్య 5 అక్రమ నిర్మాణాల షెడ్లను పూర్తిగా నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి అనుమతి లేకుండా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాటేదాన్ లో అనుమతి లేకుండా షెడ్ల నిర్మాణం చేపట్టారని, గతంలో ఫిర్యాదు రావడంతో నోటీసులు ఇవ్వడం జరిగింది అయినా అక్రమ నిర్మాణదారులు నోటీసులకు ఎలాంటి వివరణ ఇవ్వకపోవడంతో షెడ్లను పూర్తిగా కూల్చి వేయడం జరిగిందన్నారు. అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టి నష్టపోవద్దని, నిర్మాణం చేపట్టాలంటే జిహెచ్ఎంసి నుండి అనుమతి తీసుకొని నిర్మించుకోవాలన్నారు. కూల్చి వేసిన ప్రాంతంలో మళ్లీ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.




# నూతనంగా ఎంపికైన ఆర్మీ జవాన్ కు సన్మానం



ప్రజాక్షేత్రం గజ్వేల్ నియోజవర్గ ప్రతినిధి ఏప్రిల్ :22ఆజాద్ డిఫెన్స్ అకాడమీ గజ్వేల్ ఆధ్వర్యంలో ఎంపికైన వరుణ్ నీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పురుషోత్తం రెడ్డి మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ఆర్మీ రంగంలోకి యువత ని ప్రోత్సహించి ఆర్మీలో జాయిన్ అయ్యేటట్లు చూడాలని ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ (రిటైర్ ఆర్మీ )నీల చంద్రం కు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తోగుట సీఐ లతీఫ్ పాల్గొన్నారు.

# ప్రమోషన్స్ తో చిక్కులు..

**స్టార్ హీరో , శ్రీలీలపై ఫిర్యాదులు**

ఇటీవల బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ తో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సినీ నటులకు కూడా ఈ విమర్శలు తప్పట్లేదు. ఇక గుట్కా, ఖైనీ కంపెనీల యాడ్స్ విషయంలో కూడా నటీనటులపై ట్రోలింగ్ జరుగుతోంది. తాజాగా విద్యాసంస్థలకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్న అల్లు అర్జున్, శ్రీలీలపై కూడా పోలీస్ కేసు నమోదు చేయాలంటూ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఏఐఎస్ఎఫ్ తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లో కొన్ని విద్యాసంస్థలు సినీ తారలను బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించుకున్నాయి. అల్లు అర్జున్, శ్రీలీల కూడా ఇలాగే కొన్ని ప్రముఖ విద్యాసంస్థలకు ప్రచారకర్తలుగా ఉన్నారు. వారి ఫొటోలతో ఆయా సంస్థలు ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. అయితే ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆ విద్యాసంస్థలు కూడా కొంతమంది ర్యాంకర్ల ఫొటోలు ప్రచురించాయి. ఆ ఫొటోలతోనే అసలు గొడవ మొదలైంది. అయితే ఒకే విద్యార్థి వివిధ కాలేజీల్లో చదువుతున్నట్టు తప్పుడు ప్రచారం జరుగుతోందని, ఆ ప్రచారం కూడా అల్లు అర్జున్, శ్రీలీల వంటి సినీ నటీనటులతో జరుగుతోందని విద్యార్థి సంఘాల నేతలు అంటున్నారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని చెబుతున్నారు. ఆయా విద్యాసంస్థలతోపాటు, వాటి ప్రచారకర్తలపై కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





# ఆ ఒక్క విషయంలో తగ్గేదేలే అంటున్న అజిత్

ప్రముఖ నటుడు అజిత్ ప్రొఫెషనల్ రేసర్ అనే సంగతి తెలిసిందే. సినిమా షూటింగ్స్ లేకపోతే రేసింగ్ బైక్స్, కార్లతోనే కాలక్షేపం చేస్తుంటారాయన. తన టీమ్‌తో కలిసి అజిత్ తాజాగా మరో ఘనత సాధించారు. బెల్జియంలో నిర్వహించిన స్పా ఫ్రాన్‌కోర్‌ఛాంప్స్ సర్క్యూట్‌లో ఆయన టీమ్ రెండో స్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ టీమ్ ఆనందం వ్యక్తం చేసింది. సినిమా అయినా, స్పోర్ట్స్ అయినా అజిత్ ఉన్న చోట పాజిటివ్ ఎనర్జీ ఉంటుందని కొనియాడింది. టాలీవుడ్‌కు చెందిన సినీ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అజిత్‌కు శుభాకాంక్షలు తెలిపింది. ఇదొక అద్భుతమైన విజయమని, అజిత్ గర్వపడేలా చేశారని పేర్కొంది. పలువురు సినీ ప్రముఖులు, నెటిజన్లు అజిత్‌కు విషెస్ తెలియజేస్తున్నారు.ఈ ఏడాది జనవరిలో జరిగిన 24హెచ్ దుబాయ్ కారు రేసింగ్‌లో అజిత్ పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ పోటీల్లో అజిత్ టీమ్ మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇటలీలో ఇటీవల జరిగిన 12హెచ్ రేస్‌లోనూ మూడో స్థానం దక్కించుకుంది.



# భార్యలకు రోగాలు వస్తే, భర్తలు విడాకులు ఇస్తారు

## సమంత సంచలనం

తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత .. హీరో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. నాగ చైతన్య , సమంత కాంబినేషన్‌లో సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. ఏమాయ చేశావే, మనం, ఆటో నగర్ సూర్య, మజిలి వంటి సినిమాలు వీరి కాంబినేషన్‌లో వచ్చాయి. నాగ చైతన్య, సమంతలు వివాహం చేసుకున్నారు. అయితే కొన్నాళ్లకే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఈ జంట విడిపోతున్నట్లు ప్రకటించారు. ఇండస్ట్రీలో బెస్ట్ జోడిగా ఉంటారనుకునేలోపే వీరు విడిపోయారు. పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. అయితే సమంత, నాగ చైతన్య విడాకులకు కారణం ఇప్పటి వరకు ఎవరికి తెలియదు. వీరిద్దరు విడిపోవడానికి ఖచ్చితమైన కారణాలు వెల్లడించకపోవడంతో అనేక ఊహాగానాలు నెట్టింట చక్కర్లు కొడుతూ ఉంటాయి. తాజాగా సమంత ఓ సోషల్ మీడియా పోస్ట్‌ను లైక్ చేయడం ఇప్పుడు సరికొత్త వివాదాన్ని రగిల్చిందనే చెప్పాలి. వైవాహిక బంధాలు విచ్ఛిన్నం కావడంపై వచ్చిన ఒక సోషల్‌మీడియా పోస్ట్‌ను సమంత లైక్ చేయడంతో ఇప్పుడు వారి విడాకుల విషయం హాట్ టాపిక్ అయింది. సమంత లైక్ చేసిన పోస్ట్ సారాంశం చూస్తే.. అనారోగ్యంతో ఉన్న భార్యను వదిలించుకోవడానికే భర్తలు మొగ్గు చూపుతున్నారనేది ఆ పోస్ట్ కాన్సెప్ట్. జీవిత భాగస్వామి తీవ్ర అనారోగ్యానికి గురైతే, ఆ భర్త భార్యను వదిలేయడానికి ఇష్టపడుతున్నాడు. అయితే, మహిళలు మాత్రం భర్త ఆరోగ్యం బాగోకపోయినా అతడిని విడిచిపెట్టాలని ఏమాత్రం అనుకోవడం లేదు. ఓ సర్వే ప్రకారం కూడా ఇది రుజువైంది. భార్యతో ఎమోషనల్ అటాచ్‌మెంట్ లేకపోవడం వల్లే భర్త ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాడని సర్వేలో తెలియజేయగా, ఆ పోస్ట్ ని సమంత లైక్ చేయడంతో సోషల్ మీడియాలో వారి విడాకుల విషయం చర్చనీయాంశం అయింది. కొందరు నెటిజన్స్..సమంతకి మయోసైటిస్ అని తెలియడం వల్లనే నాగ చైతన్య విడాకులు ఇచ్చాడని, సమంత ఇప్పుడు దానిని ఇలా ఇన్‌డైరెక్ట్‌గా తెలిపిందని కామెంట్ చేస్తున్నారు.

# మరాఠీ హీరోయిన్ తో రామ్ పోతినేని ప్రేమాయణం..?

టాలీవుడ్ ఉస్తాద్ రామ్ పోతినేని ప్రేమలో పడ్డాడా..? ప్రముఖ యంగ్ హీరోయిన్ తో హీరోగారు డేటింగ్ చేస్తున్నారా..? అంటే సినీ సర్కిల్స్ నుంచి మాత్రం అవునన్న సమాధానమే వినిపిస్తోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచలర్స్ లిస్ట్ లో రామ్ ఒకడు. గతంలో రామ్ పెళ్లి అంటూ పలుమార్లు వార్తలు వచ్చినప్పటికీ.. అవి చివరకు పుకార్లుగానే మిగిలాయి. కానీ ఈసారి మాత్రం రామ్ పెళ్లి పీటలెక్కడం ఖాయమంటూ ఇండస్ట్రీలో బలంగా ప్రచారం జరుగుతోంది. 'మిస్టర్ బచ్చన్' మూవీతో కుర్రాళ్ల హృదయాలు దోచుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేతో రామ్ ప్రేమలో పడ్డాడని.. ఇద్దరూ డేటింగ్ కూడా చేస్తున్నారనే వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు.. తాజాగా రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ఇరువురూ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్స్ లో తమ ఫోటోలను పంచుకున్నారు. అయితే ఈ ఫొటోల బ్యాక్‌గ్రౌండ్స్ జాగ్రత్తగా గమనిస్తే కొంచెం సేమ్ టూ సేమ్ అన్నట్లుగా ఉన్నాయి. దీంతో ఒకే రూమ్ నుంచి ఇరువురు పిక్స్ తీసుకుని ఒకే రోజు పోస్ట్ చేశారని.. రామ్, భాగ్యశ్రీ మధ్య ఏదో నడుస్తుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. కొందరైతే ఒక అడుగు ముందుకేసి.. భాగ్యశ్రీతో రామ్ లవ్ లో పడ్డాడని ప్రచారం చేసేస్తున్నారు. మరి ఈ ప్రచారం ఎంత వరకు నిజమో తెలియాల్సి ఉంది.



# 'తమ్ముడు' రిలీజ్ డేట్ ఫిక్స్..!

ఎన్నో ఆశలు పెట్టుకుని నితిన్ చేసిన రాబిన్‌హుడ్ సినిమా అతన్ని బాగా నిరాశ పరిచింది. దీంతో నితిన్ ఇప్పుడు తన ఆశలన్నింటినీ తమ్ముడు సినిమాపైనే పెట్టుకున్నాడు. వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను దిల్ రాజు తన బ్యానర్లో నిర్మించాడు. వాస్తవానికి తమ్ముడు సినిమా ఫిబ్రవరిలోనే రావాల్సింది. కానీ రాబిన్‌హుడ్ వల్ల తమ్ముడు పలు వాయిదాలు పడింది. పలు వాయిదాలు పడిన తమ్ముడు సినిమా ఇప్పుడు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకున్నట్టు తెలుస్తోంది. జులై 4న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నాడట. ఇంకా దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇవాళో, రేపో దీనిపై అనౌన్స్‌మెంట్ వచ్చే ఛాన్సుంది. అయితే జులై 4ని దిల్ రాజు సెలెక్ట్ చేసుకోవడం వెనుక ఎన్నో కారణాలున్నాయి. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పోటీ ఎక్కువ ఉండటం ఒక రీజనైతే, ఆల్రెడీ రాబిన్‌హుడ్ తో ప్రేక్షకుల ముందుకొచ్చి నిరాశ చెందిన నితిన్.. ఇప్పుడు వెంటనే మరోసారి వస్తే ఆ సినిమాకు ఓపెనింగ్స్ పరంగా ఇబ్బందులు ఎదురయ్యే ఛాన్సుంది. అందుకే కొంచెం గ్యాప్ తీసుకుని తమ్ముడుకు భారీ రేంజ్ లో ప్రమోషన్స్ నిర్వహించి ఆ తర్వాత సినిమాను రిలీజ్ చేస్తే మంచి ఓపెనింగ్స్ దక్కుతాయని దిల్ రాజు ప్లాన్ చేశాడట.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330